# దూరవిద్యాకేంద్రం

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాద్ - 500 004.

ఫోన్ నెం. 040-23241923, www.teluguuniversity.ac.in


## అసైన్‌మెంట్స్‌కు సంబంధించి ఎం.సి.జె. (ఒక సంవత్సరం కోర్సు) విద్యార్థులకు సూచనలు

- ప్రతి పేపరుకు 20 మార్కులు కేటాయించబడినవి. ఐదు పేపర్లకు కలిపి మొత్తం 100 మార్కులు
- అసైన్‌మెంట్లకు సమాధానాలు పాఠ్యసామగ్రి మరియు ఇతర సంబంధిత పుస్తకాలు, ఆర్టికల్స్ తదితర విషయ పరిశీలన చేసి వివరంగా స్వదస్తూరితో రాసి పేపరు వారీగా విడివిడిగా సమర్పించవలెను. జిరాక్స్ ప్రతులు, డి.టి.పి. చేసిన ప్రింట్లు అంగీకరించబడవు.
- ప్రతి అసైన్‌మెంట్‌పై అభ్యర్థి పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పేపరు పేరు, కోర్సు సంవత్సరం విధిగా పేర్కొనాలి.
- పూర్తి చేసిన అసైన్‌మెంటు తేది:30.8.2011 సాయంకాలం 5.00 లోపుగా డైరెక్టర్, దూరవిద్యాకేంద్రానికి సమర్పించాలి. గడువు తేది ముగిసిన తరువాత అసైన్‌మెంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడవు.
- అసైన్‌మెంట్లు సమర్పించనట్లయితే గైరుహాజరుగా పరిగణించబడుతుంది. (ఉత్తీర్ణులు కాలేదని గమనించగలరు)
- అసైన్‌మెంట్లు సమర్పించేటప్పుడు ప్రతి పేపరుకు బ్రౌను షీటు బౌండు చేయించి దాని మీద విద్యార్థి పేరు, హాల్‌టికెట్ నెంబరు, అడ్మిషన్ నెంబర్లు రాసి పంపించవలసి ఉంటుంది.

### పేపర్-1 :: కమ్యూనికేషన్ పరిశోధన

**I.** **ఈ కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు సంక్షిప్తంగా రాయండి.**

1. ఊహాప్రతిపాదన (Hypothesis)
2. శాంపిల్
3. ప్రయోగ పద్ధతి
4. ప్రశ్నావళి
5. డైరెక్షన్ ఆఫ్ ట్రీట్‌మెంట్
6. కోడ్ షీట్
7. పూర్వ పరిశోధనలు (రివ్యూ ఆఫ్ లిటరేచర్)
8. రిఫరెన్స్ ఇచ్చే పద్ధతి

**II.** **ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు సవివరంగా రాయండి.**

1. గృహిణులపై తెలుగు టీవీ సీరియళ్ళ ప్రభావాన్ని లెక్కగట్టేందుకు ఏ పరిశోధనా పద్ధతిని ఆశ్రయించవచ్చు. వివరించండి.
2. తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో సంపాదకుడి లేఖల్ని అధ్యయనం చేయడానికి పరిశోధనాపద్ధతిని రూపొందించండి.
3. చారిత్రాత్మక పరిశోధనాపద్ధతిలో మీ జిల్లాకు/ ప్రాంతానికి చెందిన ఒక పత్రికను గురించి పరిశోధనా వ్యాసం రాయండి.

### పేపర్-2 :: అభివృద్ధి కమ్యూనికేషన్

**I.** **ఈ కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు సంక్షిప్తంగా రాయండి.**

1. రూస్తో మోడల్
2. ఎచీవ్‌మెంట్ మోటివేషన్
3. ఛటీరా ప్రయోగం
4. What Now-another development
5. గాంధీ-అభివృద్ధి జర్నలిజం
6. I.C.T.లు
7. సాధికారత
8. సంప్రదాయ మాధ్యమాలు

**II.** **ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు సవివరంగా రాయండి.**

1. ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాలను గురించి సోదాహరణంగా వివరించండి.
2. మీడియాపై ప్రపంచీకరణ ప్రభావాన్ని విశ్లేషించండి.
3. అభివృద్ధి కమ్యూనికేషన్ విషయమై మీడియా పాత్ర ఏ విధంగా ఉందో చర్చించండి.

## పేపర్-3 :: తెలుగు భాష, నిర్మాణం, శైలి

**I. ఈ కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు సంక్షిప్తంగా రాయండి.**

1. అధికార భాష
2. వ్యవహారిక భాష
3. ప్రసార భాష
4. మాండలిక భాష
5. సాంకేతిక భాష
6. ఆన్‌లైన్ నిఘంటువులు
7. లిప్యంతరీకరణం
8. ఈ క్రింది పేరాను అనువదించి శీర్షిక పెట్టండి.

United Nations Radio formed with the aims of promoting peace and security around the world, the station made its first broadcast in 1946.

"This is the United Nations" the announcer said portentously. "Calling the peoples of the World". During the 1950s. UN Radio made around six hours of programmes a day, in 33 languages. Which were then relayed the 100 countries on their own national radio stations. The united nations radio station has scale back its operations now, but it sill produces feature programmes about initiatives at the united nations, and twice-daily news round-ups.

## పేపర్-4 :: ICTలు, కొత్తతరం మీడియా

ఈ కింది ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.

1. వెబ్‌పేజ్ - వెబ్‌సైట్ - హోమ్‌పేజ్ అంటే ఏమిటి? మూడింటి గురించీ ఒక్కొక్క వాక్యంలో తెలియజేయండి.
2. ఇ-న్యూస్ పేపర్ అంటే ఏమిటి? దాని ముఖ్య లక్షణాలు చెప్పండి.
3. ఇంటరాక్టివ్ మల్టీమీడియా అంటే ఏమిటి?
4. ఆన్‌లైన్ ప్రెజెన్స్ - ఆఫ్‌లైన్ ప్రెజెన్స్ అంటే ఏమిటి?
5. వెబ్ డిజైనింగ్- వెబ్ డెవలపింగ్ ఈ రెండింటికీ భేదాన్ని వివరించండి.
6. ఆర్ ఎస్ ఎస్ అంటే ఏమిటి?
7. పాడ్ క్యాస్టింగ్ అంటే ఏమిటి?
8. సోషల్ నెట్‌వర్క్ అంటే ఏమిటి? ప్రపంచ ప్రఖ్యాతమైన కొన్ని సోషల్ నెట్‌వర్కుల పేర్లు చెప్పండి.
9. ప్లాగరిజమ్ అంటే ఏమిటి?
10. సిటిజన్ జర్నలిజం అంటే ఏమిటి?

ఈ కింది వాటిలో ఏవేని మూడింటికి సవివరంగా సమాధానాలు రాయండి.

1. పాతతరం మీడియా మీద కొత్తతరం సోషల్ మీడియా ప్రభావం ఏయే విధాలుగా ఉంటుందో చెప్పండి.
2. వెబ్‌సైట్ అడ్రస్ (యుఆర్ఎల్)లో ఉండే వివిధ భాగాల గురించి వివరించండి.
3. భారతదేశంలో ఇంటర్‌నెట్ పరమైన సమస్యల్ని వివరించండి.
4. మల్టీమీడియా అంటే ఏమిటి? ఇంటర్‌నెట్‌లోని మల్టీ మీడియా సౌకర్యాల గురించి వివరించండి.
5. ప్రింట్, టీవీ, వెబ్ - ఈ మూడు విధాల మీడియాకోసం రచనలు చేయడంలో చూపాల్సిన భేదాలు వివరించండి.
6. సమాచార సేకరణ పరికరంగా ఇంటర్‌నెట్ ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో వివరించండి.

## పేపర్-5 :: ప్రాజెక్ట్ రిపోర్ట్

**(తరువాత పేజీలో చూడగలరు)**

* * *

# పేపర్ - V ప్రాజెక్టు రిపోర్టు / సూపర్‌వైజర్

**1.0** పరిచయం :

కమ్యూనికేషన్, జర్నలిజం మాస్టర్ డిగ్రీ (ఎంసిజె) ద్వితీయ సంవత్సరంలో ప్రాజెక్టు రిపోర్టుతో కలిపి వంద మార్కులు చొప్పున ఐదు పేపర్లు ఉంటాయి. రెండవ సంవత్సరంలో విద్యార్థులు విధిగా ఏదైనా అంశం మీద ప్రాజెక్టు రిపోర్టు సమర్పించవలసి ఉంటుంది. మీడియా తదితర రంగాలలో చోటుచేసుకుంటున్న అనేక ధోరణులు, పరిణామాలను శాస్త్రీయ పద్ధతిలో పరిశోధన చేయడం ద్వారా లభ్యమయ్యే పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడమే దీని ముఖ్యోద్దేశ్యం.

**2.0.** విధి విధానాలు, నిబంధనలు :

***2.1.*** *లక్ష్యాలు*

ఎం.సి.జె ప్రాజెక్టు / డిసర్టేషన్ చేయడం ద్వారా

- విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలు పెంపొందించడం
- శాస్త్రీయ పరిశోధనతో పరిశోధన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం
- భావవ్యక్తీకరణ, విశ్లేషణాత్మక రచన, విషయాన్ని సరిగ్గా ప్రెజెంట్ చేసే సామర్థ్యం వంటివి కల్గించడం
- పరిశోధనకు అవసరమయ్యే పరికరాలను ఎన్నుకోవడం
- ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిజం, ప్రజా సంబంధాలు, అడ్వర్టయిజింగ్, అభివృద్ధి కమ్యూనికేషన్ తదితర కమ్యూనికేషన్ రంగాలలో పరిశోధనలు చేపట్టడం

**3.0.** పరిశోధన ప్రతిపాదన రూపకల్పన :

***3.1.*** *పరిశోధనాంశం ఎంపిక :*

పరిశోధన చేపట్టే అంశం ఎంపికలో విద్యార్థులందరూ తాము తీసుకునే సూపర్‌వైజర్ / గైడ్‌తో చర్చించిన మీదట పరిశోధనాంశం గైడ్ ధృవీకరనతో సమర్పించవలసి ఉంటుంది. మీరు ఎంపిక చేసుకునే పరిశోధనాంశంపై ఏవైనా మార్పులు, చేర్పులు చేసుకునే అధికారం దూరవిద్యా కేంద్రానికి ఉంటుంది.

***3.2*** *సూపర్‌వైజర్ / గైడ్ అర్హతలు, పరిశోధన కొనసాగింపు :*

మీ పరిశోధన కొనసాగించడానికి రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలలోని కమ్యూనికేషన్, జర్నలిజం శాఖలలోని ఫ్యాకల్టీ సభ్యులను సూపర్‌వైజర్ / గైడుగా ఎంపిక చేసుకోవచ్చు. వీరికి అదనంగా కమ్యూనికేషన్, జర్నలిజంలో పోస్టుగ్రాడ్యుయేషన్ కలిగి మీడియా తత్సమాన అనుబంధ సంస్థలలో కనీసం మూడు సంవత్సరాల అనుభవంకలిగిన వారు కూడా గైడ్‌గా వ్యవహరించడానికి అర్హులు. వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తులు కూడా గైడెన్స్ ఇవ్వడానికి అర్హులు.

దీనిని బట్టి చూస్తే మూడు అంచెలుగా జర్నలిజాన్ని బోధిస్తున్న వారు ఎంసిజె, ఎంఫిల్ డిగ్రీలు కలిగి మీడియా అనుభవం కలిగినవారు ఇవేమీ లేకుండా మీడియాలో విశేష అనుభవం కలిగిన వారు కూడా ప్రాజెక్టు రిపోర్టు సూపర్‌వైజర్ / గైడ్‌గా వ్యవహరించవచ్చు.

ఎంసిజె రెండవ సంవత్సర విద్యార్థులైనటువంటి మీరు చేయవలసిందల్లా ఈ అర్హతలకు సరిపోయే వారిని గుర్తించి, ఎంపిక చేసుకోవడమే.

రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలలో కమ్యూనికేషన్, జర్నలిజం శాఖలలో పనిచేస్తున్న అధ్యాపకులందరూ గైడెన్స్ ఇవ్వడానికి అర్హులని ఇప్పటికే చెప్పడం జరిగింది. వారి వివరాలు తెలిసిన మేరకు కింద ఇవ్వడమైనది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (జర్నలిజం శాఖ)

1. డా. కె.సుధీర్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ 2. డా. వి.సత్తిరెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్

ఉస్మానియా విశ్వవిద్యాలయం, జర్నలిజం శాఖ

1. డా. నరేంద్ర, అసోసియేట్ ప్రొఫెసర్
2. డా. బి.బాలస్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ **(9849578445)**
3. డా. ఎం.శ్రీనాథ్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ **(23546050)**
4. డా. వి.శ్యాంసుందర్, అసోసియేట్ ప్రొఫెసర్ **(9347578986)**

ఇఫ్లూ యూనివర్సిటీ, కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం శాఖ సీఫెల్, ఉస్మానియా క్యాంపస్

1. డా. సి.పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్ **(9348610948)**
2. డా. జి.నాగమల్లిక, అసోసియేట్ ప్రొఫెసర్ **(9949648127)**
3. శ్రీ జి.కృష్ణారావు, అసోసియేట్ ప్రొఫెసర్ **(9290262068)**

**తెలంగాణా విశ్వవిద్యాలయం (నిజామాబాద్), జర్నలిజం శాఖ**

1. ఆచార్య శివశంకర్. ప్రొఫెసర్ **(9849252330)** 2. డా. సి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్

3. కె.రాజారామ్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ 4. శాంత, అసిస్టెంట్ ప్రొఫెసర్

**ఆంధ్రా విశ్వవిద్యాలయం, జర్నలిజం శాఖ, విశాఖపట్నం**

1. డా. డి.వి.ఆర్.మూర్తి, అసోసియేట్ ప్రొఫెసర్ **(9985051793)** 2. డా. బాబీవర్ధన్, అసోసియేట్ ప్రొఫెసర్

3. డా. రామకృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ **(9441663874)**

**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (తిరుపతి), జర్నలిజం శాఖ**

1. ఆచార్య వి.దుర్గా భవాని, ప్రొఫెసర్ **(9394620048)** 2. ఆచార్య ఎం.వి.రమణమ్మ, ప్రొఫెసర్

3. డా. విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ 4. డా. సి.వాణి, అసోసియేట్ ప్రొఫెసర్ **(9866057627)**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు, జర్నలిజం శాఖ**

1. డా. జి.అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2. డా. J. మధుబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ **(9393110848)**

**కృష్ణా విశ్వవిద్యాలయంల (మచిలీపట్నం). జర్నలిజం శాఖ**

1. డా. సి.ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ 2. డా. పి.విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్

3. జి. లీలా వరప్రసాద్, అకడమిక్ కన్సల్టెంట్ (9396699768) 4. ఎ. సుభాషిణి, అకడమిక్ కన్సల్టెంట్

**రచన జర్నలిజం కళాశాల, హైదరాబాద్**

1. ఆర్.ఉమామహేశ్వరరావు (ప్రిన్సిపాల్) **(9247457017)**

రెండవ క్యాటగిరీలో చాలా మంది ఎం.సి.జె. పూర్తి చేసిన తర్వాత మీడియాలో పనిచేస్తున్నారు. ఉదాహరణకు మాత్రమే వీరిలో కొందరి పేర్లను ఇవ్వడమైనది. మిగతా వారిని మీరే అర్హతలు బట్టి ఎంపిక చేసుకోవచ్చు.

1. కె.రామచంద్రమూర్తి, చీఫ్ ఎడిటర్, హెచ్.ఎం. టి.వి
2. వి.శ్రీనివాస్ (బిజినెస్ ఎడిటర్, ఆంధ్రజ్యోతి, హైదరాబాద్) **(998511006)**
3. ఆర్.సంతోష్ కుమార్ (స్పోర్ట్స్ ఎడిటర్, ఈనాడు , హైదరాబాద్) **(8008709816)**
4. డా. జి.చక్రధర్ (ప్రిన్సిపాల్, సాక్షి జర్నలిజం కళాశాల)
5. బి.వి.ప్రసాద్ (సీనియర్ రిపోర్టర్, ఆంధ్రభూమి) **(9849998090)**
6. ఈ.ఉమేష్ (రిపోర్టర్, సాక్షి, హైదరాబాద్) **(9912199428)**
7. బి.కేశవరావు (మహాటివి)
8. విశ్వనాధన్ (ఎన్ స్టూడియో) **(9290193417)**
9. పురుషోత్తం (ఎన్ టివి) **(9010234232)**
10. భావనారాయణ (సీనియర్ టి.వి. జర్నలిస్ట్) **(9849488185)**
11. జి.ఎస్.రామ్మోహన్ **(9866340839)** (అవుట్‌పుట్ ఎడిటర్, ఎబిఎన్. ఆంధ్రజ్యోతి)
12. ఐ.ఆర్.శ్రీనివాసరావు **(8008004455)** సిటీ బ్యూరో చీఫ్, ఈనాడు
13. విశ్వేశ్వరరావు **(8106579112)** సిటీ బ్యూరో చీఫ్, వార్త
14. రాజేంద్ర ప్రసాద్ ఈటివి-2 ఇంచార్జ్ **(8008001970)**
15. రజనీకాంత్, టివి.9 **(9948254888)**
16. రాజశేఖర్ (ఎన్‌టివి) **(9866966669)**

మూడవ క్యాటగిరీలోని సూపర్‌వైజర్లు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో విశేష అనుభవం కలిగి నిష్ణాతులైనవారై ఉండాలి.

అన్ని తెలుగు దినపత్రికల ఎడిటర్లతో పాటు ఎమ్.నాగేశ్వరరావు (ప్రిన్సిపల్, ఈనాడు జర్నలిజం స్కూలు), కొమ్మినేని శ్రీనివాసరావు (చీఫ్ ఎడిటర్, ఎన్.టి.వి), రామకృష్ణారెడ్డి (చీఫ్ ఎడిటర్, సాక్షి), కె.శ్రీనివాస్ (ఎడిటర్, ఆంధ్రజ్యోతి), ఎ.వి.నరసింహారావు, ఇన్‌పుట్ ఎడిటర్, హెచ్‌ఎం టి.వి **(9553586003)** తదితరుల గైడెన్స్‌లో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయవచ్చు.

విద్యార్థులు వారికి అనుకూలమైన గైడ్స్‌ను అర్హతల మేరకు ఎన్నుకొని వారి నుంచి అంగీకారపత్రాన్ని పొంది ప్రాజెక్టు రిపోర్టు టైటిల్‌తో సహా డైరెక్టర్ దూరవిద్యాకేంద్రానికి పంపి ముందస్తు ధృవీకరణ, అనుమతి పొందవలసి ఉంటుంది. ఈ ప్రక్రియను ***30-8-2011*** లోగా పూర్తి చేయవలసి ఉంటుంది. తదుపరి వచ్చిన దరఖాస్తులు ఈసంవత్సరానికి అనుమతించడం జరగదు. పూర్తి చేసిన ప్రాజెక్టు రిపోర్టు రెండు కాపీలు (బౌండ్ లేదా స్పైరల్ బైండింగ్) **సెప్టెంబర్ 30, 2011 సాయంకాలం 5 గంటలలోగా** దూరవిద్యా కేంద్రానికి సమర్పించవలసి ఉంటుంది. దాని తరువాత వచ్చిన ప్రాజెక్టు రిపోర్టులు స్వీకరించడం జరుగదు.

## 4.0. ప్రాజెక్టు రిపోర్ట్

### *4.1. సూచనలు*

(1) మీరు ఎంచుకున్న అంశం నేరుగా జర్నలిజం, టీ.వీ ఛానళ్లు, దినపత్రికలు, అంశకాలిక పత్రికలు, ప్రజా సంబంధాలు, అడ్వర్టయిజింగ్‌లకు చెందినదయి ఉండాలి.

(2) అధ్యయన అంశంగా సమర్పించే ప్రాజెక్టు రిపోర్టు పరిశోధనాత్మకంగా ఉండాలి.

(3) పరిశోధనకు సంబంధించి ఏ పద్ధతిని అవలంభిస్తున్నారో ప్రాజెక్టు నివేదికలో వివరించాలి.

(4) పరిశోధన పత్రం సుమారు 40 పేజీలకు తగ్గకుండా తయారుచేయాలి.

(5) ఇతర పరిశోధనా పత్రాల నుంచి కాపీ చేసినవి, జిరాక్స్ తీసినవి తిరస్కరించబడతాయి.

(6) విద్యార్థులందరూ తమకు కేటాయించిన గైడ్స్ / సూపర్‌వైజర్ల సూచనలు, సలహాలను అనుసరించి పరిశోధనా పత్రాన్ని వారి పర్యవేక్షణలో తయారు చేయవలసి ఉంటుంది.

(7) పరిశోధన పత్రాన్ని డబుల్ స్పేస్‌లో *డి.టి.పి* చేయించాలి.

(8) ప్రతి విద్యార్థి రెండేసి కాపీలను సమర్పించాలి.

(9) పరిశోధన పత్రం చివరన బిబ్లియోగ్రఫీ / గ్రంథాల సూచిని పొందుపరచాలి.

(10) పర్యవేక్షకుని సంతకంతో కూడిన ధృవపత్రాన్ని పరిశోధన పత్రానికి జతచేయడం మరువరాదు.

### *4.2. నమూనా పరిశోధనా పత్రం (అభ్యర్థి అవగాహన కోసం మాత్రమే)*

(1) **అంశం :** మహిళలపై టెలివిజన్ ప్రభావం - ముఖ్యంగా గృహిణులపై ప్రభావం కోణంలో అధ్యయనం / ప్రాజెక్టు

(2) **పరిచయం :** టెలివిజన్ ఆవిర్భావం, సాధించిన ప్రగతి, మహిళల్లో చైతన్యానికి టీవీ చేస్తున్న కృషి, ప్రసార కార్యక్రమాలు గురించి పరిచయం. ముఖ్యంగా గృహిణులు టెలివిజన్‌ను ఉపయోగించుకుంటున్న విధానంపై విశ్లేషణ.

(3) **ఉద్దేశ్యం :** టెలివిజన్ ప్రసారాలు, సీరియళ్లు, ఇతరత్రా వినోద కార్యక్రమాలు వలన మహిళలు, ముఖ్యంగా గృహిణులు ఎలా ప్రభావితం చెందుతున్నారో అనే అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయడం

(4) **లక్ష్యాలు :**

(1) వివిధ టెలివిజన్లలో వస్తున్న ప్రసారాలను పరిశీలించడం.

(2) మహిళా సంబంధిత కార్యక్రమాలను విశ్లేషించడం.

(3) గృహిణులకు చెందిన ప్రసారాలను ప్రత్యేకంగా పరిశీలించడం.

(4) ఆయా కార్యక్రమాలపై వారు ఎలా ప్రభావితం అవుతున్నారో అంచనా వేయడం.

### *4.3. పరిశోధన వేగవంతం అయ్యేందుకు*

#### 4.3.1 ఏం చేయాలి...

సమస్య, ఎంచుకున్న ప్రాధాన్యత దృష్ట్యా పరిశోధనా పద్ధతులను ఎంపిక చేసుకోవాలి. కాలం, ఖర్చు వంటి వాటికి లోబడి, సమాచార లభ్యత, సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పరిశోధన కొనసాగించాలి. అభ్యర్థికి ఆసక్తి ఉన్న అంశాన్ని ప్రాజెక్టుగా ఎంపిక చేసుకోవడం వలన అధ్యయనం సులభతరంగా సాగుతుంది. మాస్ కమ్యూనికేషన్‌కు సంబంధించి పత్రికలు, టీవీలు, రేడియో, ప్రజా సంబంధాలు, అడ్వర్టయిజింగ్, ఇంటర్‌నెట్ వంటి వాటిని ఎంపిక చేసుకోవడం మంచిది. మాస్ మీడియా గ్రంథాలు, దినప్రతికలు, జర్నల్స్, గత పరిశోధనా పత్రాలు, ప్రభుత్వ వార్షిక నివేదికలు, వెబ్‌సైట్లు వంటివి ప్రాజెక్టులో భాగంగా సమాచార సేకరణకు ఉపయోగపడతాయి.

#### 4.3.2 ఏ పద్ధతి అనుసరించాలి...

పరిశోధన శాస్త్రీయంగా, సమగ్రంగా, వేగవంతంగా పూర్తి అయ్యేందుకు శాంప్లింగ్ ద్వారా కొన్ని ముఖ్య పరిశోధన పద్ధతులు అవలంభించడం ఉత్తమం. సర్వే పద్ధతిలో ప్రశ్నావళి, ఇంటర్వ్యూ, కేస్‌స్టడీ పద్ధతి విషయ విశ్లేషణ (Content Analysis) వంటి విధానాల వలన ఫలితాలు శాస్త్రీయంగా రావడమే కాకుండా పరిశోధన ప్రశంసాపూరితంగానూ ఉంటుంది.

#### 4.3.3 ఏ క్రమంలో రాయాలి...

అధ్యయన అంశాన్ని ఒక క్రమపద్ధతిలో, చాప్టర్లువారీగా విభజించి వ్రాయటం చాలా అవసరం. అధ్యయన గ్రంథంలో (1) పరిచయం (2) పూర్వపరిశోధనల సమీక్ష (3) పరిశోధనా పద్ధతి (4) దత్తాంశ సమర్పణ (5) అధ్యయన ఫలితాలు- విశ్లేషణ (6) ముగింపు (7) గ్రంథాలు / రిఫరెన్స్ సూచి అనే క్రమంలో ప్రాజెక్టు రిపోర్టును తయారు చేస్తే అందంగానూ, అర్థవంతంగానూ ఉంటుంది.

**4.4.4 పరిశోధనకు డేటా ఎలా సంపాదించాలి...**

మీరు ఎంపిక చేసుకునే టాపిక్ (అంశం)కి సంబంధించిన డేటాను గ్రంథాలయాలు / జర్నళ్ళు, మ్యాగజీనులు సంబంధిత పుస్తకాల నుంచి పొందవచ్చు. వీటితోపాటు ఇంటర్నెట్‌లోని వివిధ వెబ్‌సైట్‌ల నుంచి కూడా లభ్యమవుతుంది. దీనికి నెట్ బ్రౌసింగ్ చేయవలసి ఉంటుంది.

**5.0. ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పణ**

***5.1. ప్రాజెక్టు రిపోర్టు సమర్పణ వివరాలు ...***

A4 సైజులో కనీసం 40 పేజీలతో కూడి డబుల్ స్పేస్‌కి ఎక్కువ లేకుండా మీ ప్రాజెక్టు రిపోర్టు ఉండాలి. సూచించిన పేజీల సంఖ్య మీరు చివర్లో ఇచ్చే అనుబంధాల (appendix)కి అదనంగా మాత్రమే ఉండాలి. పూర్తి చేసిన ప్రాజెక్టు రిపోర్టు రెండు కాపీలను దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌కి సెప్టెంబర్ **30, 2011**లోగా సమర్పించవలసి ఉంటుంది.

***5.2. ప్రాజెక్టు రిపోర్టు మూల్యాంకనం...***

విశ్వవిద్యాలయ జర్నలిజం శాఖలోని ఫ్యాకల్టీ మరియు ఎక్స్‌టర్నల్ నిపుణులు ప్రాజెక్టు రిపోర్టు మూల్యాంకనం చేస్తారు.

డైరెక్టర్ ఐ/సి

# అనుబంధం - 1

## ఎం.సి.జె. ప్రాజెక్టు రిపోర్ట్‌కి టాపిక్, సూపర్‌వైజర్ ఆమోదం ప్రతిపాదన

రిజిస్ట్రేషన్ నం. : [ ]

విద్యార్థి పేరు : ..........................................................................

చిరునామా : ..........................................................................

..........................................................................

..........................................................................

కోర్సు :

ప్రాజెక్టు రిపోర్టు అంశం (Title) : ..........................................................................

..........................................................................

సూపర్‌వైజర్ పేరు : ..........................................................................

సూపర్ వైజర్ చిరునామా (సెల్ నెం.సహా): ..........................................................................

..........................................................................................................................

సూపర్‌వైజర్ విద్యాత్మక డిగ్రీలు : ..........................................................................

జర్నలిజం, కమ్యూనికేషన్‌లో డిగ్రీలు : ..... ....................................................................

మీడియాలో ఎన్ని
సంవత్సరాల అనుభవం : ..........................................................................

పనిచేస్తున్న విశ్వవిద్యాలయం /
మీడియా సంస్థ : ..........................................................................

ప్రాజెక్టు రిపోర్టు ఇంతకు ముందు చేసిన వాటికి నకలు కాకూడదు.

విద్యార్థి సంతకం
తేది :

సూపర్‌వైజర్ సంతకం
తేది :

డైరెక్టర్ ఐ/సి